క్లుప్తంగా

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో విద్యార్థులు

పాల్వంచ: పట్టణంలోని శ్రీ విద్య పాఠశాలలో మంగళవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యాక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు కృష్ణాష్టమి పండుగ విశిష్టతను వివరించారు.

కిన్నెరసానిని సందర్శించిన ఏఎస్పీలు

పాల్వంచరూరల్: పర్యాటక ప్రాంతమైన మండలంలోని కిన్నెరసానిని మంగళవారం భద్రాచలం, ఏటూరునాగారం ఏఎస్పీలు పరితోష్ పంకజ్, సంకేత్ సందర్శించారు. ఈ సందర్భంగా డీర్ పార్కులోని దుప్పులు, ప్రాజెక్టు పైనుంచి జలాశయాన్ని వీక్షించారు. అనంతరం జలాశయంలో వారు బోటు షికారు చేశారు. వీరి వెంట సీఐ వినయ్‌కుమార్, పాల్వంచ రూరల్ ఎస్ఐ కార్తీక్ ఉన్నారు.

గణేష్ ఉత్సవ సమితి ఎన్నిక


పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

పాల్వంచరూరల్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వర్తక సంఘం భవనంలో పాల్వంచ గణేష్ ఉత్సవ సమితి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమితి సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతలచెరువు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు భీమాల్ జైన్‌కుమార్, వింజమూరి మురళీకృష్ణమాచార్యులు, గడిదేశి వెంకటేశ్వర్లు, లింబానాయక్, కార్యదర్శి తేజావత్ రాములునాయక్, భూక్యా మోహన్, రవినాయక్, ధరావత్ సురేష్, కోశాధికారి రాపాక రమేష్, ఆహ్వాన కమిటీ కన్వీనర్ అలువాల సందీప్, గౌరవ అధ్యక్షుడిగా బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, యడ్లపల్లి శ్రీనివాసకుమారు, పసుమర్తి రాములను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు.

మూన్నూరుకాపు కమిటీ..


సంఘం కమిటీ సభ్యులు

పాల్వంచరూరల్: జగన్నాథపురం గ్రామంలో మంగళవారం మండల మూన్నూరుకాపు సేవా సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అడపాల వెంగళరావు, ఉపాధ్యక్షుడిగా సుంకర రంగారావు, బాదర్ల జోషికుమార్, ప్రధాన కార్యదర్శి గంధం నర్సింహారావు, కోశాధికారి ధర్మపురి ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా బోగి లక్ష్మయ్య, సభ్యులుగా చల్ల వెంకన్న, రామిశెట్టి లక్ష్మణ్, ఆర్గనైజర్లుగా పూజల ప్రసాద్, గంధం సతీష్, జలగం హనుమంతయ్య, కొండపల్లి నాగేశ్వరరావు, తోట నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మీప్రసన్న

ఇల్లెందురూరల్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఐసీడీఎస్ ఇల్లెందు ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీప్రసన్న అన్నారు. పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా మండలంలోని పలు అంగన్‌వాడీ పాఠశాలల్లో విద్యార్థినిలు, బాలింతలు, గర్భిణులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. ప్రస్తుతం ముఖ్యంగా మహిళల్లో పౌష్టికాహార లోపం వల్లే రక్తహీనత అధికంగా ఉంటోందని పేర్కొన్నారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

జూలూరుపాడు: మాచినేనిపేటతండా గ్రామ పంచాయతీ పెద్దతండా అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. హెచ్‌ఎం నాగజ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు భూక్యా లలిత, లకావత్ స్రవంతి, భూక్యా సునీత, వాంకుడోత్ శారద తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ మార్గదర్శకులు గురువులు

ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని మంగళవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన మహనీయుడని కొనియాడారు. విద్యార్థులు వేసే ప్రతి అడుగులో వారి ఉన్నతిని కాంక్షిస్తూ, వారి బంగారు భవిష్యత్తే లక్ష్యంగా వారిని తీర్చిదిద్దుతామన్నారు.

– సాక్షి నెట్ వర్క్


పాల్వంచరూరల్: కిన్నెరసానిలోని గిరిజన క్రీడా ఆశ్రమ పాఠశాలలో..


కొత్తగూడెంరూరల్: త్రివేణి పాఠశాలలో..


కొత్తగూడెంఅర్బన్: గురువులతో ఆశ్రమం సభ్యులు


ఇల్లెందు: సింగరేణి స్కూల్‌లో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు


టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో...


సుజాతనగర్: ఉపాధ్యాయుల వేషధారణలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు


పాల్వంచ: బొల్లేరుగూడెం పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు


జూలూరుపాడు: ఎంఈఓ వెంకటేశ్‌ను సన్మానిస్తున్న విద్యార్థులు


కొత్తగూడెంఅర్బన్: వివేకానంద పాఠశాలలో..


జూలూరుపాడు: పాపకొల్లు హైస్కూల్‌లో..



సింగరేణి(కొత్తగూడెం): సెయింట్ జోసఫ్ స్కూల్‌లో


టేకులపల్లి: కొండెంగులబోడు పాఠశాలలో...


సుజాతనగర్: కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

పెంచిన వేతనాలు చెల్లించండి



పాల్వంచరూరల్: తహసీల్దార్ నాగరాజుకు సమ్మె నోటీసును అందజేస్తున్న కార్మికులు

పాల్వంచరూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ నుంచి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం తహసీల్దార్ నాగరాజుకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు, పి.మంగమ్మ, వై.ప్రభావతి, జకరయ్య, వంట కార్మికులు రమాదేవి, లక్ష్మి, కృష్ణవేణి, పద్మ, సమ్మక్క, ఫరీదా, నజీమ్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలను తక్షణమే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. ముదిగొండ లక్ష్మి, గడల మంగమ్మ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేదంటే ఈనెల 20 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్.నిర్మల, బి.వీరి, డి.రమణ, బి.సత్యావతి, విజయ నిర్మల, లక్ష్మి, నాగమణి, కృష్ణమ్మ, సోని, తిరుపతమ్మ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చాకిరీ

ఇల్లెందు: ఆరేళ్లుగా సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేసీఆర్ ప్రభుత్వం వేతనం పెంచకుండా వెట్టి చాకిరీ చేయిస్తోందని ఇఫ్టూ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్‌షావలీ విమర్శించారు. మంగళవారం ఇల్లెందులోని జేకే సివిల్ గెస్ట్ హౌజ్ పార్క్ సెక్యూరిటీ మస్టర్ అడ్డాలో మాట్లాడారు. ఈ నెల 10న ఇల్లెందులో కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేసిందని ఆరోపించారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి వేతనాల పెంపు పట్టించుకోకపోవటం దుర్మార్గమన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల గోడు తెలిసిన ప్రజా ప్రతినిధులు సీఎం కేసీఆర్‌తో చర్చించి వేతనాలు పెంచే దిశగా కృషి చేయకపోవటం


మాట్లాడుతున్న యాకుబ్‌షావలీ

పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిలో లాభాలకు కార్మికులే కారణం అని, వారిని పాలకులు విస్మరించారని, రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌కు గుణపాఠం తప్పదన్నారు. బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీతాలు 2017 నుంచి పెరగటం లేదన్నారు. వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, తరుణ్, కిరణ్, శ్రీను, చారి, సైదా, లింగమూర్తి, రాజేశ్వరి, మాధవి, ఫాతిమా, మంజు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్ అప్పగించిన పోలీసులు

కొత్తగూడెంఅర్బన్: రైల్వే స్టేషన్‌లో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను, ఫిర్యాదు చేసిన వ్యక్తికి మంగళవారం రాత్రి పోలీసులు అప్పగించారు. ఇందుకు సంబంధించిన వివరాలు త్రీటౌన్ సీఐ మురళీ తెలిపిన వివరాలు... పట్టణ పరిధి మేరదబస్తీకి చెందిన బైరి రవికుమార్ కుమారుడు ఆగష్టు 19వ తేదీన రైల్వే స్టేషన్‌లో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. గమనించిన వెంటనే ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఎంక్వైరీ చేసి, గుర్తించి సెల్‌ఫోన్‌ను రవికుమార్‌కు అప్పగించారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించండి


పాల్వంచరూరల్: ఉల్వనూరు పీహెచ్‌సీ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు

పాల్వంచరూరల్: ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఉల్వనూరు, జగన్నాథపురం పీహెచ్‌సీల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డా రవికుమార్, ఆశా కార్యకర్తలు తులసీరాం, పుష్ప, రమణ, మరియా, ఉషా, లలిత, సుజాత పాల్గొన్నారు.

సుజాతనగర్: ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు వీర్ల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో మంగళవారం ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. 23 ఏళ్లుగా ప్రాథమిక స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లను ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. గతంలో సమ్మె చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌కు పిలిపించి డిమాండ్లను పరిష్కరిస్తానని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. ఆశా వర్కర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, 32 రకాల పుస్తకాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇవ్వాలని, 16 నెలల కరోనా రిస్క్ అలెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హైస్కూల్‌కు మైక్ సెట్ వితరణ

జూలూరుపాడు: కాకర్ల హైస్కూల్‌కు మంగళవారం దాత మైక్ సెట్‌ను వితరణ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్, కాకర్ల గ్రామానికి చెందిన బత్తుల నరసింహారావు తాను చదువుకున్న పాఠశాలకు టీచర్స్ డే సందర్భంగా రూ.40 వేలు విలువ గల మైక్ సెట్‌ను హెచ్‌ఎం బాలాజీకి అందజేశారు.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు


పతకాలు సాధించిన విద్యార్థులు

పాల్వంచ: ఈనెల 3న విజయవాడలో జరిగిన వైఎస్ఆర్ మెమోరియల్ జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్వంచకు చెందిన పవన్‌రెడ్డి కరాటే శిక్షణ కేంద్రం విద్యార్థులు పతకాలు సాధించారు. పలు విభాగాల్లో 9 బంగారు, 1 కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన అమృత, కార్తికేయ, హార్దిక్, దేవాన్ష్, రిత్విక్, భవిష్‌లను కరాటే మాస్టర్ పవన్‌రెడ్డి మంగళవారం అభినందించారు. అదేవిధంగా శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ రాణి అభినందించారు.

వినతిపత్రం అందజేత

సూపర్‌బజార్(కొత్తగూడెం): తమ సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మంగళవారం డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ పాల్గొన్నారు.

05కెజిఎం428- వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు

మోకాళ్లపై నిల్చుని నిరసన


నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని క్రమబద్ధీకరించి, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు.

విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి



మాట్లాడుతున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

సుజాతనగర్: విద్యార్థులు చిన్ననాటి నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించాలని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, విద్యావేత్త డాక్టర్ రమేష్ కుమార్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు మీద ఏకాగ్రత పెట్టాలన్నారు. చావా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈనెల 11న కళాశాలలో మెగా జాబ్ మేళా ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సీతారాం ప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త జగదీష్, రమేష్, శ్రీకాంత్, సైదయ్య హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు

సింగరేణి(కొత్తగూడెం): కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి, దళితబంధు పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తల పథకాలుగా మారాయని, స్థానిక ఎమ్మెల్యేల జోక్యంతో వారి కార్యకర్తలకు మాత్రమే ఈ పథకాలు వర్తింపజేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు ఆరోపించారు. మంగళవారం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెంలోని పలు వార్డుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రచార ఆర్భాటం కోసమే ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు. మార్కెట్‌లో నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు నిత్యావసర వస్తువుల ధరలు 200 శాతం పెరిగాయని, ఈ నెలలో కూరగాయల ధరలు 37శాతం పెరిగినా పట్టించుకోని ప్రభుత్వం, ఎన్నికల నేపథ్యంలో వార్డులలో రూ.కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం విడ్డూరం అన్నారు. ఆవుల శ్రీరాములు, కొలిపాక వెంకటేశ్వర్లు, కుక్కల ముత్తేష్, అట్ల వెంకటేశ్, అనిల్, పవన్ అప్పారావు, కిరణ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ బాలరాజు

ఇల్లెందురూరల్: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ బాలరాజు అన్నారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవీఎంలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటు వేసే విధానంపై అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా, ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా విద్యావంతులు గ్రామాలలో ప్రచారం చేయాలని చెప్పారు. అనంతరం ఈవీఎంలపై ఓటు వేసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలారపు పద్మ, వైస్ ప్రిన్సిపాల్ బిందుశ్రీ, అధ్యాపకులు రాజు, కిరణ్, శేఖర్, చెంచురత్నయ్య, ఇంద్రాణి, రమేష్, సురేంద్ర కుమార్ తదితరులు, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉచితంగా వైద్య సేవలు


మాట్లాడుతున్న పూల్‌సింగ్

టేకులపల్లి: హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టేకులపల్లిలో నెలకొల్పిన 100 పడకల ఆస్పత్రిలో బుధవారం నుంచి అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆస్పత్రి డైరెక్టర్ బానోతు పూల్‌సింగ్, వైద్యులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆస్పత్రిలో విలేకరులతో మాట్లాడారు. ఎండీ ఫిజీషియన్, ఎంబీబీఎస్, సర్జన్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని, రాబోయే రోజుల్లో పిల్లలు, స్త్రీలు, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులను కూడా తీసుకొస్తున్నట్లు తెలిపారు. ల్యాబ్ సదుపాయం కూడా ఉన్నదని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో వైద్యులు హరికృష్ణ, విజయ్, అజయ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దోమల నివారణ చర్యలు

టేకులపల్లి: సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామాల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం మలేరియా ప్రభావిత గ్రామాలలో ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఇళ్లలో దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, సంపత్‌నగర్ ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ప్రారంభించారు. వైద్యాధికారి మాట్లాడుతూ.. అందరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని విజ్ఞప్తి చేశారు. పల్లె దవాఖాన వైద్యురాలు శైలజ, సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్, మానస, ధనసరి రాంబాబు పాల్గొన్నారు.

విజయవాణి మరణించి ప్రజల్లో జీవిస్తోంది


మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

సింగరేణి(కొత్తగూడెం): కొందరి మరణం వృథా కాదని, కంచర్ల విజయవాణి మరణించినా ప్రజల గుండెల్లో ఎప్పటికీ జీవిస్తుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. మంగళవారం రామవరం 8వ వార్డు పంజాబ్‌గడ్డలో కంచర్ల విజయవాణి రెండో వర్ధంతి సందర్భంగా 200మంది పేద మహిళలకు చైర్‌పర్సన్ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ట్రస్ట్ ద్వారా ఆమె భర్త కంచర్ల జమలయ్య ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ జి.రఘు, టూటౌన్ ఎస్‌హెచ్‌ఓ రమేష్, కంచర్ల జమలయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి, పాటి మోహన్‌రావు, రంగారావు, మునిగడప వెంకటేశ్వర్లు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

పాల్వంచరూరల్: కిడ్నీ సంబంధిత రోగులు పాల్వంచలోని ప్రభుత్వాస్పత్రికి వస్తే మణుగూరు, భద్రాచలంలోని ఆస్పత్రులకు వెళ్లాలని వైద్యులు సూచించడం విడ్డూరంగా ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం మొండికట్ట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వానాకాలంలో ప్రజలు అనారోగ్యాల బారినపడి ఆస్పత్రులకు వెళ్లాలంటే కనీసం అంబులెన్స్ సౌకర్యం కూడా లేదన్నారు. అంబులెన్స్ సౌకర్యంతోపాటు డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లేదంటే ఆందోళన చెస్తామని హెచ్చరించారు. గంధం మల్లికార్జునరావు, సాయి, కేతిని కుమారి, రాజేశ్వరి పాల్గొన్నారు.

కొమరయ్య సేవలు చిరస్మరణీయం


మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

సింగరేణి(కొత్తగూడెం)/ఇల్లెందు: యూనియన్ కొమరయ్య సేవలు చిరస్మరణీయమని, నేడు సింగరేణిలో కార్మికులు అనుభవించే ప్రతి హక్కూ కొమరయ్య పోరాట ఫలితమేనని ఏఐటీయూసీ కేంద్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. మంగళవారం ఇల్లెందులోని పాతబస్టాండ్ వద్ద, కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట... సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మనుబోతుల కొమరయ్య విగ్రహం వద్ద ఆయన 27వ వర్ధంతిని సీపీఐ, ఏఐటీయూసీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసిరెడ్డి మాట్లాడుతూ.. సింగరేణిలో ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించిన ఘనత కొమరయ్యదేనన్నారు. దమ్మాలపాటి శేషయ్య, జి.వీరస్వామి, మల్లికార్జున్, ఎస్వీ రమణ, కె.రాజ్‌కుమార్, కె.సారయ్య, నజీర్ అహ్మద్, నాగేశ్వరరావు, సుందర్, ముస్తాఫా పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824
లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148
భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476
ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ -79979 58226
టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎన్. శేషయ్య - 99121 99148